**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 21 మే, 2020.**

## అధికార ప్రతిపక్షాలు రెండూ
## కేంద్ర విద్యుత్ చట్ట సవరణలను వ్యతిరేకించాలి

విద్యుత్ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రమాదకర సవరణలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బహిరంగంగా ప్రకటించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. ఆ సవరణలు ఆమోదం పొందితే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా వుండదు. సామాన్యులకు తక్కువ, సంపన్నులకు భారీ పరిశ్రమలకు ఎక్కువగా ఛార్జీలు నిర్ణయించే క్రాస్ సబ్సిడీ విధానం లేకుండా పోతుంది. అంటే కొత్త విధానంలో విద్యుత్ ఛార్జీలు పై తరగతులవారికి తగ్గి సామాన్యులకు పెరుగుతాయి. ప్రస్తుతం ఎస్‌సి, ఎస్‌టిలకు, రజక, క్షౌర వృత్తిదార్లకు, చేనేత కార్మికులకు, స్వర్ణకారులకు ఒక పరిమితి వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్ ఇకపై వుండదు. కాబట్టి రైతులకు, సామాన్య ప్రజానీకానికి నష్టకరమైన కేంద్ర సవరణలను అందరూ వ్యతిరేకించాలి. దేశమంతటా విద్యుత్ ప్రసారాన్ని కేంద్రమే నియంత్రించేలా గ్రిడ్ నిర్వహణను మార్చేసి రాష్ట్రాల విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించనుంది. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌ను నియమించడం, విద్యుత్ టారిఫ్ నిర్ణయించడంతో సహా రాష్ట్ర ప్రభుత్వాలకున్న అన్ని అధికారాలను కేంద్రం గుంజుకుంటుంది. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే చట్ట సవరణలను ప్రజాస్వామ్య ప్రియులందరూ వ్యతిరేకించడం అవసరం.

విద్యుత్ రంగంలో సంస్కరణల పేరిట ప్రభుత్వాలు వేసే భారాలకు వ్యతిరేకంగా తొలినుండీ పోరాడుతున్న వామపక్ష పార్టీలు కేంద్ర సవరణలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. పొరుగునవున్న తెలంగాణతోసహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే కేంద్రం ప్రతిపాదించిన సవరణలను వ్యతిరేకిస్తూ బహిరంగంగా ప్రకటించాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా వెంటనే సవరణను వ్యతిరేకిస్తూ ప్రకటించాలి. వినాశకరమైన సవరణలను వ్యతిరేకించకుండా మౌనం వహించడం తగదు.

రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం టిడిపి కూడా ఈ విషయంపై నోరు మెదపకపోవడం సరి కాదు. ఒకవైపు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఆందోళన చేస్తున్న టిడిపి కేంద్ర సవరణ ప్రమాదాన్ని గురించి ఒక్కమాట మాట్లాడడం లేదు. కనుక ప్రజల ప్రయోజనాల రక్షణకు, రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోరుకునే వారంతా విద్యుత్ చట్ట సవరణలను వ్యతిరేకించాలని కోరుతున్నాము. కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో విద్యుత్ బిల్లులు అధికంగా రావడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. పాత స్లాబ్, రేటు ప్రకారమే వసూలు చేయాలి. లాక్‌డౌన్ కాలానికి రాయితీ ఇవ్వాలి. విద్యుత్ సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి